సూర్య నేటి దినపత్రిక 18వ వసంతంలోకి
www.suryaa.com
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 22, అక్టోబర్ 2024 పేజీలు - 8

# యాగ మూర్తులకు హారతిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్య క్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ఆలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 40,85,825.

## నల్లగొండ జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రంలో 265 మంది ట్రైనీ (ఏ.ఆర్)కానిస్టేబుళ్ళ

# 9 నెలల బేసిక్ ఇండెక్షన్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి

- ట్రైనీ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్‌కి ముఖ్యతిదిగా హాజరైన రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు ఐపీఎస్.
- ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందిస్తూ ప్రాణవాయువులా పనిచేయాలి సీపీ రాచకొండ
- పోలీస్ శాఖలో అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ,తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలి







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్లగొండ జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో తొమ్మిది నెలల బేసిక్ ఇండెక్షన్ ట్రైనింగ్ సంగారెడ్డి, వికారాబాద్, కామారెడ్డి, నారాయణపేట, నిర్మల్ జిల్లాలకు చెందిన 265 మంది ఏ.ఆర్ ట్రైనీ కానిస్టేబుళ్ళ పాసింగ్ అవుట్ పరేడ్‌కి ముఖ్యతిదిగా రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సుధీర్ బాబు ఐపీఎస్, సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ నల్లగొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ గారు హాజరైనారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది నెలల శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న ట్రైని కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ వీక్షించి రాచకొండ సిపి మాట్లాడుతూ 9 నెలలు ఎంతో క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైని కానిస్టేబుల్ కు అభినందనలు తెలియజేస్తూ పోలీస్ శాఖలో అంకిత భావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఇక్కడ మంచి ఆక్సిజన్ పొందుతూ శిక్షణ పూర్తి చేసుకున్నారు.ఇకనుంచి నూతన ఉత్సాహంతో ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందిస్తూ ప్రాణవాయువు లాగా పని చేయాలన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగం అంటేనే ఎన్నో సవాళ్ళతో కూడుకున్న ఉద్యోగం అని, మిగతా 2లో

# స్వర్ణగిరిలో "స్వామి వారి నిత్య కళ్యాణమహోత్సవం"

భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారి కళ్యాణమహోత్సవం అత్యంత వైభవంగా,భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు.ఉదయం 10ః30నిమిషాలకు విశ్వేశ్వరుడౌన శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలతో అలంకరించి అర్చక స్వాములు స్వామి వారి నిత్య కళ్యాణమహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కళ్యాణాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పోందారు.స్వామి వారికి ప్రతి గురువారం తిరుప్పావడ సేవ జరుగుతుందని,సకల ప్రాణకోటికి అహరం లబించేందుకు శ్రీ స్వామి వారికి 450కిలోల అన్న ప్రసాదాన్ని,పులివోర,లడ్డు,వడ తదితర పిండి వంటలను నివేదన చేసి అర్చక స్వాములు వేదోక్తంగా మంగళహారతులు సమర్పించారు.



## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా

# జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**నల్గొండ జిల్లా బ్యూరో**

మహిళా శిశు వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి క్రీడా పోటీలను స్థానిక మేకల అభినవ స్టేడియం నందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సువాస్ సెల్వాయి జీవితం వికలాంగులకు ఆదర్శమని అతడు టోక్యోలో జరిగిన పారా ఒలంపిక్స్‌లో రెండుసార్లు మెడల్ సాధించి దేశానికి వన్నె తెచ్చారని కలెక్టర్ అన్నారు. అంగవైకల్యం అనేది ఎవరికి అడ్డు కాదని ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి వైకల్యం అడ్డు రాదని ఆమె అన్నారు ఈరోజు రేపు జూనియర్, సీనియర్ దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహిస్తూ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను ఈ నెల 25 నవంబర్ నుండి జరిగే రాష్ట్ర స్థాయిలో దివ్యాంగుల ఆటల పోటీలకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో జూనియర్, సీనియర్ దివ్యాంగులకు క్యారం చెస్ షాట్ పుట్ వీల్ చైర్ పరుగు పందెం పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కలెక్టర్ గారు స్వయంగా చెస్ గేమ్ లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులతో ఉత్సాహాన్ని నింపడం జరిగింది దివ్యాంగుల పరుగు పందెం పోటీలను జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించడం జరిగింది దివ్యాంగ క్రీడా పోటీలలో సోదర సోదరీమణులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని ఇందులో మిగతా 2లో

## పలు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



భువనగిరి, మేజర్‌న్యూస్ ః నియోజక అబివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మండల పరిదిలోని చీమలకొండూరునుండి సికిందర్ నగర్ వరకు వయా ముస్త్యాలపల్లి వరకు 5.2 కి.మీ బీటీ రోడ్డుకు 3.47కోట్లతో కొబ్బరికాయ కొట్టి,పూజలు నిర్వహించి పనులను ప్రారంబించారు.అదేవిదంగా బండసోమారం నుండి వీరవెల్లి గ్రామము వరకు 3.2కిమీలకు బీటీ రోడ్డునకు 2.12 కోట్లతో శంకుస్దాపన చేసారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాటలాడుతు గత ప్రభుత్వా అబివృద్దిని మరచినదని తెల్పారు.కాంగ్రేస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హమీలను అమలు చేస్తున్నారని తెల్పారు.అందులో భాగంగా ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు ఉండాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెల్పారు.ఈ కార్యక్రమములో పలువురు నాయకులు,ప్రజలు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీని పీకేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదు

### మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మహా వృక్షం లాంటి కెసిఆర్ బి ఆర్ఎస్ పార్టీని పీకే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ మంగళవారం హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో జరిగిన మీటింగు లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ అనే మొక్కను మొలవనీయనని అనడం హాస్యాస్పదమని అన్నారు. ఏ ఉపన్యాసంలో మాట్లాడిన కెసిఆర్ ను తిట్టడమే తన ధ్యేయంగా భావించి ఉపన్యాసించడం జరుగుతుందని మహా వృక్షం లాంటి కెసిఆర్ ని పీకేయడం తన నుంచి కాదని , తులసి వనములో గంజాయి మొక్క లాంటి రేవంత్ రెడ్డిని పీకి వేసేటందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తెలంగాణ జాతిపిత, చావు నోట్లో తలను పెట్టి తెలంగాణను సాధించిన వ్యక్తి కెసిఆర్ అని కొనియాడినారు. పది సంవత్సరాలు తెలంగాణ అభివృద్ధి కొరకు నిర్విరామంగా పని చేసిన వ్యక్తి, రైతు యొక్క వ్యవసాయ వృద్ధిరేటును పెంచి, ఉదాహరణకు ఒక తుంగతుర్తి నియోజకవర్గం లోనే 1,20,000 ఎకరాలకు గోదావరి నీటిని తీసుకువచ్చి 12 లక్షల టన్నుల వరి దాన్య ఉత్పత్తికి తోడుపడి రైతుబిడ్డగా కొనసాగిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. తాను ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చిన తరువాత పోలీస్ డిపార్ట్మెంట్ తో సహా ప్రతి డిపార్ట్మెంట్లో ధర్నాలు చేసే అధ్వాన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్, తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, దొంగర శ్రీనివాస్, కల్లెట్లపల్లి శోభన్ బాబు, కడారి దాసు, మట్టి పల్లి వెంకట్, నాగారం మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, కడెం సైదులు, బెడద రాములు, పోతరాజు తదితర బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## తోటి కార్మికుడికి ఆర్థిక సహాయం అందజేత



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః గతంలో తమతో పాటు ఓ ప్రైవేటు కంపెనీలో పని చేసిన పెద్దగూడెం గ్రామానికి చెందిన రవి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మండలంలోని వెంకిర్యాల గ్రామానికి చెందిన జిల్కపల్లి బాల్‌రాజు ఆధ్వర్యంలో తోటి కార్మికులు లింగస్వామి,గణేష్,శ్రీనివాస్ రెడ్డి,ప్రభాకర్,శ్యామ్ మల్లేష్,శ్రీశైలం,బాల్ రెడ్డి, నరసింహలు సమకూర్చిన 7500 రూపాయలను గురువారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డిఎంహెచ్‌వో



మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రిని గురువారం డి ఎం హెచ్ ఓ కోటాచలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత ప్రభుత్వ ఆసుపత్రి నూతనంగా నిర్మించిన భవనానికి అడ్డంగా ఉందని దీనివలన నూతన భవనం ప్రజలకు అవుపడ్తలేదని దీనిని కలెక్టర్ ఆదేశాలు రాగానే కూల్చివేస్తామన్నారు. ఈ విషయమై పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. కూల్చివేత తర్వాత నూతన భవనం ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. ఆయన వెంట తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ఉన్నారు.

## ఇంటింటి సర్వేను తప్పులు దొర్లకుండా డాటా ఎంట్రీ చేయాలి

### ఆర్డీవో సూర్యనారాయణ



మునగాల, మేజర్‌న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర ఇంటి ఇంటి సర్వేలో ఎటువంటి తప్పులు దొర్లకుండా డాటా ఎంట్రీ చేయాలని ఆర్డీవో సూర్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తాసిల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయలలో ఏర్పాటుచేసిన డాటా ఎంట్రీని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎన్యుమరేటర్లు ఇంటింటి సర్వే ను త్వరితగదన పూర్తి చేయాలన్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీని దయాల్, ఆర్ఐ రామారావు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు




మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మర్రిగూడ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాడుగుల మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన గ్యార నరసింహ తన స్నేహితుడు ఏర్పుల శివతో కలిసి మాల్ నుండి మర్రిగూడకు బంధువుల ఇంటికి వస్తుండగా తిరుగండ్లపల్లి గుట్ట దగ్గర మూలమలుపు వద్ద అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన పొదలో పడిపోయింది. ఈ ఘటనలో గ్యార నరసింహ అక్కడికక్కడే మృతి చెందగా ఏర్పుల శివకు తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం బాడీని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## 9 నెలల బేసిక్ ఇండెక్షన్ ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

శారీకంగా, మానసికంగా దృఢంగా ఉన్నపుడే ఎలాంటి సవాల్లనైనా ఎదుర్కొనగలం అన్నారు. ఈ ట్రైనింగ్ అనంతరం కూడా రోజు వ్యాయామం చేసి ఫిట్ గా ఉండాలన్నారు. పోలీసుశాఖ అంటేనే క్రమ శిక్షణకు మారుపేరు అని, అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని ట్రైనీ కానిస్టేబుల్స్ కు సూచించారు. ఎంతో కష్టబడి చదివించిన తల్లితండ్రుల కలల్ని సాకారం చేయాలని అన్నారు.మీరు ఈ తొమ్మిది నెలల ట్రైనింగ్ మీ యొక్క 36 సంవత్సరాలు సర్వీస్ పూర్తి అయ్యేవరకు ఇక్కడ శిక్షార్థులు నేర్పిన శిక్షణా తోడ్పడుతుందని అన్నారు. అనంతరం శిక్షణా కాలంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బెస్ట్ అల్ రౌండర్ జె.అనిల్,బెస్ట్ ఇండోర్ ఆర్.మహేష్,బెస్ట్ ఔట్ డోర్ ముజిబుద్దిన్,బెస్ట్ ఫైరర్ టీ. ప్రశాంత్, పరేడ్ కమండర్ నరేష్ గార్లకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డీటీసీ రమేష్,అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రాములు నాయక్, డిటిసి డియస్పి విఠల్ రెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివ రాం రెడ్డి,ఏ. ఆర్ డీఎస్పీ శ్రీనివాస్,సిఐలు డానియల్ రాజశేఖర్ రెడ్డి,రాజు ఆర్.ఐలు హరిబాబు, శ్రీను,సంతోష్ , యస్.ఐలు బాబు,ప్రవీణ్, శ్రీనివాస్, భరత్ ఆర్.యస్.ఐ అఖిల్ చంద్ర, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య మరియు ఇండోర్,అవుట్ డోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలు ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

(మొదటిపేజీ తరువాయి)

దివ్యాంగులు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వామ్యంతో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి.కృష్ణ వేణి జిల్లా యువజన క్రీడ అధికారి విష్ణుమూర్తి స్కూల్ గేమ్ ఫెడరేషన్ విమల సిడిపిఓలు నిర్మల, లావణ్య కుమారి,హరిత ఫిజికల్ డైరెక్టర్స్ సఖీ స్టాఫ్ సునీత, నాగమణి, సిబ్బంది గణేష్ కార్యాలయ సిబ్బంది వెంకట్ రెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.

## గోదాసు అనిల్‌ని పరామర్శించిన చింతల వెంకటేశ్వర్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రేవనపల్లికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గోదాసు అనిల్ కి ఇటీవల అపెండెక్స్ ఆపరేషన్ జరగడంతో గురువారము టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి వారి ఇంటికి వెల్లి పరామర్శించారు. వారితోపాటు ఉన్నారు.

# ఘనంగా మత్స్య కార్మికుల దినోత్సవం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సంఘ భవనంలో గురువారము మత్స్య కార్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సంఘ భవనం ఆవరణలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జినుకల బసవయ్య, కార్యదర్శి చింతల యాదగిరి, సంఘం నాయకులు వనం అశోక్, జినుకల భాష, పోనమోని నరసింహ, చింతల శంకర్, బాలకృష్ణ, కోసిన శంకర్, చింతల రామచంద్రం, చెక్క బసవరాజ్, పోనమోని సహదేవ్, వనం రాందాసు, చెక్క రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### టిడిపి భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి భువనగిరి పార్లమెంట్ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలనుసారం గురువారము భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్ లో కుందారపు కృష్ణమాచారి ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో టిడిపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ, రాష్ట్ర నాయకులు బడుగు దానయ్య, పట్టణ అధ్యక్షుడు బైరు లక్ష్మయ్య, నార్ల రాజు, కల్లూరి నవీన్, ఈటముని లక్ష్మయ్య, మునుకుంట్ల రామచంద్రం, తీగల కిషన్, కొక్కుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష

### 2వేల రూపాయల జరిమానా

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ముదిగొండ గ్రామం ఎర్ర భాగ్య తండాకు చెందిన రత్లావత్ రాములు ఒకరోజు జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా స్పెషల్ జ్యూడిషియన్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ పొట్ట చెన్నయ్య జరిమానా విధించినట్లు చింతపల్లి ఎస్ఐ బి. యాదయ్య తెలిపారు. అదేవిధంగా స్టేట్ హైవే 19 పై వాహనాలు తనిఖీ చేస్తుండగా ఆటోలో 17 మంది ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించుకొని ఆటో డ్రైవర్ బత్తుల యాదయ్య ఆటోను అతివేగంగా, అజాగ్రత్తతో నడుపుతుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు. పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కుక్కల దాడిలో దూడ మృతి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని వెంకటరమణ కాలనీలో బాత్క పర్వతాలు పశువుల దోడ్డిలో గురువారం ఉదయం కుక్కలు దాడి చేసి మూడు నెలల దూడను కిరాతకంగా చంపాయి. ఉదయాన్నే పాలు పితకడానికి వచ్చిన పర్వతాలు కుక్కల శబ్దం వినిపించడంతో దొడ్డిలోకి వెళ్లగా కరుస్తూ కనిపించింది. వాటిని వెళ్లగొట్టడానికి ప్రయత్నించగా కుక్కలు అత నిపై దాడికి దిగడంతో పెద్ద కేకలు వేస్తూ వెళ్లగొట్టారు. పదివేల విలువగల దూడే మృతి చెందడంతో ప్రభుత్వం బాధితుడికి నష్టపరిహారం అందించాలని కోరారు.

# కామ్రేడ్ చేరాల నరసింహ స్మారక స్థూపం ఆవిష్కరణ



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో గురువారం సిపిఐ జిల్లా నాయకులు కీర్తిశేషులు కామ్రేడ్ చేరాల నరసింహ స్మారక స్థూపం కుటుంబ సభ్యులు, సిపిఐ నాయకుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా నాయకులు పబ్బుయాదగిరి మరియు సిపిఐ నాయకులు హాజరై చేరాల నరసింహ స్మారక స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం నరసింహ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్యదర్శి భీమగాని నరసింహ, రైతు సంఘం సీనియర్ నాయకులు సురకంటి సాయిరెడ్డి, కార్యదర్శి గోడల నాగభూషణం, సహాయ కార్యదర్శి మునునూరు రాములు, వల్లందాస్ సోమయ్య ,వంగరి నరసింహ, పట్టణ కార్యదర్శి మిర్యాల కృష్ణమూర్తి, బాలయ్య, కంసాని యాదగిరి, చేరాల నరసింహ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ మోటార్ల చోరీ



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్‌లో గుర్తు తెలియని దుండగులు బుధవారం రాత్రివేళలో కరెంట్ మోటార్లు, వైర్లను ఎత్తుకెళ్లారు. కాగా గురువారము ఉదయము రైతులు దున్నకాలను చేపట్టేందుకు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి చూడగా ఇడమోని అంజయ్య, ఏనుగు అలివేలు, మునుకుంట్ల బాలరత్నం, ఇడమోని లింగస్వామి, బండారు యాదిరెడ్డి, పబ్బ కైలాసంకు చెందిన మొత్తం 7 కరెంట్ మోటార్లతో పాటు 100 మోటార్లకు సంబంధించిన కరెంట్ వైర్ ను ఎత్తుకెళ్లారు. కాగా చోరీకి గురైన మోటార్లు, కరెంట్ వైర్ల విలువ సుమారు రూ.2.20 లక్షల వరకు ఉంటుందని బాధిత రైతులు తెలిపారు. కాగా ఇటీవల పిల్లాయిపల్లి, పెద్దగూడెం గ్రామాలలో మోటార్ల చోరీ మరవకముందే ముక్తాపూర్ లో చోరీ జరగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పోలీసులు గస్తీని పెంచాలని కోరారు.

# పెండింగ్ స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం పాలనను కొనసాగిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. గురువారం పోచంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని తెలిపారు. మూడు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు అల్లాడిపోతున్నారని తెలిపారు. మూడు సంవత్సరాల నుంచి 6300 కోట్లు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి,పత్రికా ప్రకటనకే పరిమితం అవుతున్న ఈ ప్రభుత్వం హామీల విషయంలో శూన్యం ప్రదర్శిస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాలల బందు చేసే పరిస్థితి నెలకొన్నదని తెలియజేశారు. విద్యార్థులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణలో విద్యార్థుల సమస్యల గోడును వినేది ఎవరని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలను ఫీజు రియంబర్స్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని కోరారు, లేనియెడల జిల్లాలో ఎక్కడికక్కడ మంత్రులను ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది కావున ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లను విడుదల చేసి విద్యార్థులను ప్రైవేటు అధ్యాపకులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు, మంచాల మధు, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రావణ్, కార్తీక్, దినేష్, తరుణ్, మమత, సురేఖ, మధుప్రియ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్

హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళాలకు ప్రత్యేకించి స్వయం సహాయక మహిళా సంఘాలకు ఇందిరా మహిళల శక్తి కార్యక్రమం కింద వివిధ రకాల సహకారాన్ని అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. గురువారం ఆమె అనుముల మండలం హాలియాలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళ శక్తి క్యాంటీన్‌ను నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరా మహిళల శక్తి కార్యక్రమాల లో భాగంగా,రాష్ట్ర ప్రభుత్వం మహిళ శక్తి క్యాంటీన్లు బ్యాక్, సోలార్ పవర్ జనరేషన్, ఉచిత బస్సు ,మొబైల్ ఫిష్ అవుట్ లెట్లు ,మిల్క్ పార్లర్లు వంటి సౌకర్యాలను కల్పిస్తున్నమని తెలిపారు .మహిళా సంఘాలలో ఇప్పటివరకు చేరని సభ్యులను గుర్తించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.మహిళా సంఘాల సభ్యులు ఎవరైనా సహజ మరణం పొందినట్లయితే రెండు లక్షల జీవిత భీమా,ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు,అంగ వైకల్యం కలిగితే 5 లక్షల రూపాయల బీమా సౌకర్యానికి కలుగజేస్తున్నదని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో బ్యాంకు లింకేజీ కింద 1500 కోట్ల రూపాయల రుణాలు ఇప్పించనున్నట్లు తెలిపారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవ సంబరాలలో భాగంగా గ్రామాలలో తెలంగాణ సంబరాలు కింద మండలం పరిధిలో మండల సమాక్య సమావేశాలను ఈ నెల18 న పూర్తి చేయడం జరిగిందని, ప్రస్తుతం గ్రామాలలో గ్రామ సమాఖ్యా సమావేశాలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు చేస్తున్న అన్ని కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని ఆమె తెలిపారు. నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే మొదటిసారిగా హాలియాలో స్వయం సహాయక మహిళా సంఘాలకు మహిళ శక్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడం సంతోషమని, వీరిని ఆదర్శంగా తీసుకొని ఇతర ప్రాంతాలు, మహిళలు కూడా అభివృద్ధి చెందే విధంగా పనిచేసే మంచి లాభాలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం మహిళలకు సంబంధించిన అమలు చేసే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో మహిళలకు 800 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు మాత్రమేఇవ్వగా, ఇప్పుడు 1500 కోట్లు ప్రభుత్వం ఇవ్వనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ దుర్గా రామ్ రెడ్డి. మార్కెట్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ అనుపమ నరేందర్ రెడ్డి. కాకునూరి నారాయణ, ఎమ్మార్వో రఘు, ఆర్ ఐ నవీన్ మిత్ర. ఏపిఎం కళావతి తదితరులు పాల్గొన్నారు.

సూర్య



### ఆలేరు, భువనగిరి నియోజక వర్గాలలో

# కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసిన సేవాదళ్

### – పిట్టల బాలరాజు



భువనగిరి మేజర్‌న్యూస్ఃకాంగ్రెస్ సేవాదళ్ 100 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా హైద్రాబాద్‌లోని గాంధీ భవనంలో ఘనంగా నిర్వహించారు.ఇటివల జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు మరియు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్దుల గెలుపు కోసం పని చేసి గెలిపించుకున్న సందర్బంగా రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులను ఆల్‌ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ చేతుల మీదగా రాష్ట్ర అధ్యక్షులను ఘనంగా సన్మానించారు.అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి శాలువాతో రాష్ట్ర అధ్యక్షులను రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు ఘనంగా సన్మానించారు.అనంతరం మాటలాడుతు తాను కాంగ్రెస్ పార్టీ అనుబంద సంఘాలైన ఎన్‌ఎస్‌యుఐ 1990లో విద్యార్ది విభాగంలో 5 సంవత్సరాలు,యూత్ విభాగంలో 6 సంవత్సరాలు,జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా 2001 నుండి సేవాదళ్ విభాగంలో పట్టణ కార్యదర్శిగా ,జిల్లా కార్యదర్శిగా,జిల్లా ఛీఫ్ అర్గనైజర్‌గా, జిల్లా సేవాదళ్ చైర్మన్‌గా ,2009లో,2018లో రాష్ట్ర సహయ కార్యదర్శిగా,2023లో రాష్ట్ర కార్యదర్శిగా పని చేస్తు యాదాద్రిభువనగిరి జిల్లాలో సేవాదళ్‌ను బలోపేతం చేసినట్టు తెల్పారు.అందుకు గత ఎన్నికల సందర్బంగా ఆలేరు,భువనగిరి ఎమ్మెల్యేలను గెలుపులో,ఎంపి గెలుపులో కారకులైనట్టు తెల్పారు. కాంగ్రెస్ పార్టీ కోసం తాము ముందుండి పని చేస్తున్నట్టు తెల్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హమీలను అమలు చేస్తున్న విధానంను కూడ ప్రజలకు వివరిస్తున్నట్టు తెల్పారు.ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200యూనిట్ల వరకు ఉచిత కరెంట్,2లక్షల వరకు రైతులకు రుణమాఫీ, ఇప్పటికే 50వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు,ఇందిరమ్మ ఇండ్లుచ500లకే గ్యాస్‌లాంటి ఎన్నో పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెల్పారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర సహయ కార్యదర్శి సుబ్బారు శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు రవీందర్, జిల్లా మహిళ అధ్యక్షురాలు సప్పిడి శిరీష,ఉమారాణి,జిల్లా జనరల్ సెక్రటరి ఉమాకాంత్,రాజేష్.ఠాకూర్,ప్రకాష్, రవిందర్‌రెడ్డి పాల్గోన్నారు.

# సిద్దార్ధ ఐటిఐలో సిపిఆర్‌పై అవగాహన సదస్సు

### – దిడ్డి బాలాజి

భువనగిరి మేజర్‌న్యూస్ఃఇండియన్ రెడ్ క్రాస్ సోసైటి ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలోని సిద్దార్థ ఐటిఐలో సిపిఆర్‌ఐ విద్యార్దులకు అవగాహన కార్యక్రమమును నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా రెడ్‌క్రాస్ సోసైటి జిల్లా కమీటి వైస్ చైర్మన్ దిడ్డి బాలాజి పాల్గోన్ని మాటలాడుతు సిపిఆర్‌పై ప్రతి విద్యార్ది అవగాహన కల్గి ఉండాలని అన్నారు.ఈ సిపిఆర్ అనేది హర్ట్‌స్రోక్ట్ వచ్చిన మనిషిని బ్రతికించే ఒక వైద్య విధానం అని అన్నారు.ఇది ఒక ప్రధమ చికిత్సలాంటిది అని అన్నారు.ఇప్పుడు ఈ హర్ట్‌స్టోక్ అనేది ప్రతి ఒక్కరికి వయసుతో తేడా లేకుండ వస్తుందని తెల్పారు.అందుకే దినిపై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన కల్గి ఉండాలని అన్నారు.విద్యార్దులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,కష్ట పడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమములో మోటకొండూరు పిఎచ్‌సి మెడికల్ ఆఫీసర్ డా॥విజయకుమార్ విద్యార్దులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించారు.కార్యక్రమములో సోసైటి డైరెక్టర్ హమీద్ పాష,కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి,వైశాఖరెడ్డి,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,టౌన్ కమీటి డైరెక్టర్ తాళ్లపల్లి శేఖర్,సజావుద్దీన్ తదితరులు పాల్గోన్నారు.



# ప్రజాపాలన కళాయాత్ర



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి మండలకేంద్రంలోని తాటిపాముల గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కాళాకారులు తెలంగాణ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న 6గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు, 500 గ్యాస్ సిలిండర్, ఉచిత కరెంట్,రైతు రుణమాఫి, యువతకు ఉద్యోగఅవకాశాలు,ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్‌లు,స్వయం సహాయక సంఘాలకు నిధులు మంజూరు ,గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు లాంటి అభివృద్ది పథకాలను సి.యం. రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలపై కళాకరులు ప్రజాపాలన కళాయాత్ర ద్వారా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.వో భీమ్‌సింగ్,అధికారులు రాములు, పరశురాములు, వెంకన్న, యాకూబ్‌రెడ్డి, కళాకారులు ఉదయ్,శ్రీకాంత్, నాగరాజు పాల్గోన్నారు.

# చెక్ ముక్ పోటీలకు జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులు ఎంపిక



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మండల స్థాయిలో జరిగిన చెకుముకి పోటీలలో జడ్పిహెచ్‌ఎస్ వీటి నగర్ విద్యార్థులు సనహ, చరణ్, రితిక ప్రథమ స్థానంలో పొంది ఈనెల 28 తేదీ నాడు జిల్లా స్థాయి జరగబోయే చెకుముకి పోటీలకు ఎంపిక కాబడినారు. వీరికి గైడ్‌గా నరసింహ ఉపాధ్యాయులు వివరించడం జరిగినది. ఎంపిక కాబడిన విద్యార్థులను పాఠశాల ఇన్చార్జి ఉపాధ్యాయులు వొలి సుధీర్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# హిందూ ధర్మ రక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### గురుస్వాములు రాములు, గిరి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : హిందూ ధర్మ పరి రక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అయ్యప్ప గురుస్వాములు చేన్నమోని రాములు, గోవింద్ గిరి అన్నారు. అయ్యప్ప దీక్ష మాలదారులకు భిక్షను ఏర్పాటు చేసిన ప్రసాదు మంజుల దంపతులు గోవిందు ప్రసాద్-మంజుల కూతురు గ్రీషిత ప్రసాద్ (లిప్సి) జన్మదినం సందర్భంగా చింతపల్లి అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు గురువారం మధ్యాహ్నం బిక్ష పెట్టడం జరిగింది. అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

# అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘంలో చేరాలి

### – ఏపిఎం దాసరి మైసేశ్వరరావు

### – సంఘంలో లేని సభ్యులకు సంఘంలో చేరుటకు బొట్టుపెట్టి ఆహ్వానం

### – ఈ నెల 21వ తారీఖు నుండి 30వ తేది ప్రత్యేక క్యాంపులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : అర్హత ఉన్న మహిళలందరూ మహిళా సంఘంలో చేరాలనీ ఏపిఎం దాసరి మైసేశ్వరరావు మహిళలను కోరారు.గురువారం మండలంలోని చీకటి మామిడి గ్రామంలో తెలంగాణ సంబరాలలో భాగంగా మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి సంస్థ గత నిర్మాణం కార్యక్రమంలో భాగంగా మండలములో అర్హత ఉండి ఇంకా స్వయం సహాయక సంఘాలలో చేరిన వారిని గుర్తించడం జరుగుతుంది అన్నారు.కొత్తగా సంఘాలలో చేర్పించటం కోసం గ్రామ గ్రామాన ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు.అదే విధంగా ప్రతి గ్రామ సంఘంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇప్పటికీ కూడా అర్హత ఉండి సంఘాలలో చేరని సభ్యులకు బొట్టుపెట్టి సంఘాలలో చేరుటకు ఆహ్వానిచటం జరుగుతుంది అన్నారు. కావున మహిళా సంఘం లేని మహిళలు సద్వినియోగం చేసి చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు.కొత్తగా సంఘంలో చేరే వారికి సంఘం కట్టుబాట్లు పొదుపు వాటాధనం, పుస్తకా నిర్వహణ పైన అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తారీఖు నుండి 30వ తేది వరకు గ్రామ స్థాయిలో ఇట్టి సమావేశాలు నిర్వహిస్తున్నమన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు పట్టణానికి చెందిన ఎరుకొండ నిర్మలమ్మ ఇటీవల అనారోగ్యానికి గురి అయి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్కును మునుగోడు కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింగ స్వామీ,మాజీ సర్పంచ్ పందుల నరసింహ, యువజన కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ వార్డ్ సభ్యులు యాట రామస్వామి, జిట్టగోని సైదులు, బండారు మల్లేష్, దుబ్బ ప్రభాకర్, దుబ్బ రవి,పందుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు

## గాంధీ చూపిన బాటలో ముందుకు వెళ్దాం







యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు -2024" ను తేదీ 22 డిసెంబర్ 2024 ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు తెలంగాణ యాదాద్రి రెడ్ల సంక్షేమ సంగం ఫంక్షన్ హాల్ యాదగిరిగుట్ట, జిల్లా యాదాద్రి భువనగిరి నందు నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో గాంధీజీ 100 సంవత్సరాల క్రితం ప్రవచించిన అంశాల్ని ఐక్యరాజ్యసమితి 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలుగా గుర్తించి ప్రపంచ ప్రగతి కోసం 2030 నాటికి సాధించాలని ప్రకటించింది. ఈ లక్ష్యాలను గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్టాన్ గత దశాబ్దా కాలంగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ప్రజలలోకి తీసుకు వెళ్తుంది. అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆచరించేలా కృషి చేస్తున్నాము. అందులో భాగంగానే ఈ సదస్సులో గాంధీ సూచించి ఆచరించిన విజ్ఞానాన్ని ముఖ్యంగా సుస్థిర విద్య, సుస్థిర ప్రకృతి వైద్యం, సేంద్రీయ వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, సుస్థిర ఇంధన వనరులు, పర్యావరణం, సుస్థిర క్రీడలు, మహిళా సాధికారకత నీటి సంరక్షణ అంశాలపై సదస్సు నిర్వహించి వీటికి అనుగుణంగా విజ్ఞానాన్ని స్టాల్స్ ద్వారా ప్రదర్శిస్తూ గాంధీ ఫోటో గ్యాలరీ,చరక ప్రదర్శన, గ్రామ నిర్మాణ ఇంజనీర్ల ప్రదర్శన, పురాతన ఆధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, ప్రకృతి వ్యవసాయదారుల పంటల ప్రదర్శన, ఎద్దు గానుగ ప్రదర్శన, మల్కం గేమ్, యోగా ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. వీటితోపాటు ఈ కార్యక్రమంలో సుమారు పది రాష్ట్రాల నుండి సేంద్రియ వ్యవసాయం మరియు సమీకృత వ్యవసాయం చేస్తూ వ్యవసాయ రంగానికి కృషి చేస్తూ భూమిని సంరక్షిస్తూ రానున్న తరాలకు పవిత్రమైన పుడమిని అందించే ఉత్తమ రైతు దంపతులకు సుమారు 115 మందికి పుడమిపుత్ర అవార్డులు వ్యవసాయ అనుబంధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యవసాయ రంగ అధికారులకు, శాస్త్రవేత్తలకు, వైద్యులకు, జర్నలిస్టులకు, ఎఫ్‌పిఓలకు కిసాన్ సేవారత్న అవార్డులను 35 మందికి సాంప్రదాయ పద్ధతిలో సత్కరించి, పూజించాలనే సంకల్పంతో గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆలోచనలతో వినూత్న రీతిలో రైతు దేవోభవ పూజా కార్యక్రమాన్ని నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి శ్రీమతి పడమటి పావని గారు కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. పత్రిక విలేకరులు సమావేశంలో పాల్గొన్నవారు చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గానాల ప్రభాకర్ రెడ్డి బుర్ర దశరథ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ మెరుగు మధు, వ్యవసాయ రంగ కన్వీనర్ శ్రీమతి పడమటి పావని , వైస్ ప్రెసిడెంట్ గాంధారి ప్రభాకర్, యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షులు సంజయ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, ప్రతినిధులు వెంకటేశ్వర్లు, డాక్టర్ మిరియాల దుర్గాప్రసాద్, వెంకన్న, బాలరాజు, చిరంజీవి నాయక్, సతీష్, పవన్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ చేతుల మీదుగా విద్యార్థులకు డిక్షనరీస్,ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలు,నోటు పుస్తకాలు,ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి,పీఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు ఎండీ గౌస్ మొయినుద్దీన్,వద్దిరెడ్డి మధుసూదన్ రెడ్డి,విశ్రాంత ఉపాధ్యాయులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సత్రంలో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు






యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని సురేంద్రపురి సమీపంలో గల వాసవి సత్రంలో ఆర్యవైశ్య సంఘం వాసవి సత్రం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం పొలిటికల్ విభాగం జిల్లా అధ్యక్షులు తడక వెంకటేష్, సురేంద్రపురి వాసవి సత్రం అధ్యక్షులు అయిత రాములు మాట్లాడుతూ ఈ కార్తీకమాసంలో బుధవారం పంచమి తిథి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహించామని అన్నారు. యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలు తిరగడంతో పాటు యాదగిరిగుట్ట పట్టణంలోని ఆర్యవైశ్యుల అందరి వద్దకు తిరిగి అందరిని సమీకరించి పెద్ద ఎత్తున సామూహిక సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు నిర్వహించామని అన్నారు. కార్తీకమాసంలో సత్యనారాయణ స్వామి వారి వ్రతాలు ఇంత ఘనంగా నిర్వహించడం ఎంతో శుభదాయకమని అన్నారు . ఇందుకు సహకరించిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవిసత్రం నాయకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. సత్యనారాయణ స్వామి వారి వ్రతాలలో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల అందరికీ శుభం జరుగుతుంది అని , సమాజంలో శాంతి సౌభాగ్యం వెల్లి విరుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రతాలలో పెద్ద ఎత్తున దంపతులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వాసవి సత్రం ప్రధాన కార్యదర్శి ఇరుకుల రామకృష్ణ, ఆర్యవైశ్య సంఘం నాయకులు రంగ సత్యనారాయణ, లింగ సత్యనారాయణ ,నువ్వుల రమేష్ నంగునూరు బాలరాజ్ , పోకల రాము, కూరేళ్ళ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించిన రాచకొండ సిపి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం సుధీర్ బాబు, కమిషనర్ పోలీస్ రాచకొండ కమిషనరేట్, రాజేష్ చంద్ర డిసిపి యాదాద్రి భువనగిరి జోన్, ఏసిపి యాదాద్రి సైదాపురం గ్రామ శివారులో గల పోలీస్ శాఖకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. ఇట్టి స్థలంలో ఆర్మీ రిజర్వ్ హెడ్ క్వార్టర్ నిర్మాణం, పోలీస్ ట్రైనింగ్ కాలేజ్ లను ప్రారంభించాలని దానికి సంబంధించిన విధివిధానాల గురించి చర్చించినారు.తదుపరి భువనగిరి జోన్ లో గల కేసులకు సంబంధించి రివ్యూ చేసినారు. అనంతరం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో ఆధ్వర్యంలో దర్శనం ఏర్పాట్లు గావించి వేద మండపంలో వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు, లడ్డు ప్రసాదం అందజేశారు.

# మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలు



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది ఈ పోటీ పరీక్షలకు గౌతమ్ విద్యాసంస్థల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన వారు 8వ తరగతి అక్షయ 9వ తరగతి రంజిత్ మరియు శ్రీలక్ష్మి పాల్గొని ప్రథమ ద్వితీయ ద్వితీయ బహుమతులు గెలుచుకోవడం జరిగింది ఈ బహుమతులను జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి మేడం గారు విద్యార్థులకు మెమెంటు మరియు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది విద్యార్థులు ఇలాగే పోటీ పరీక్షల పాల్గొని జిల్లాస్థాయి మరియు రాష్ట్ర స్థాయిలో గెలుపొందాలని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న గౌతమి విద్యాసంస్థల చైర్మన్ రమేష్ రెడ్డి, గుర్రంపోడ్ గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలసదనం చైల్డ్ అబ్యూస్ కేసులో బాధ్యులైన

# ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలి

## - ఉప్పల శాంతి కుమార్




భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇటీవల భువనగిరి పట్టణంలోని బాలసదనంలో జరిగిన చైల్డ్ అబ్యూస్ కేసులో బాధ్యులైన ప్రతి ఒక్కరిపైన తగిన చర్యలు తీసుకోవాలని, ముఖ్యమంగా ప్రొటెక్షన్ ఆఫీసర్ ఇన్సిట్యూషనల్ కేర్ డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్‌పైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఉప్పల శాంతి కుమర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా కుమార్ మాటలాడుతు ఈ నెల 14వ తేదిన బాలసదనంలో జరిగిన చైల్డ్ అబ్యూస్ సంఘటనలో జరిగిన సమయంలో డిస్ట్రిక్ట్ లీగల్ అథారిటి సిబ్బంది ప్రత్యక్షంగా అక్కడే ఉన్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదో వివరించాలని కోరారు.ఎందుకు దాచి పెట్టినారో వివరించాలని తెల్పారు.జరిగిన సంఘన తరువాత 15వ తేదిన బాలసదనం సూపరిండెంట్ ఇచ్చిన సమాచారం మేరకు సందర్శించి నేరుగా బాలికతో జరిపిన సమాచారం మేరకు అబ్యూస్ జరిగినట్టు బాలిక తెల్పాడం జరిగినదని తెల్పారు. కాని అదే పిఓ-ఐసి బాలసదనం సూపరిండెంట్‌ను స్దానిక పోలిస్ స్టేషన్‌లో ఫీర్యాదు చేయకమనకపోవడం,బాలికను సిడబ్ల్యూసి ముందు హజరు పరచకపోవడం, తన విధులపట్ల నిర్లక్ష్యం వహించడం,నివేదిక ఇవ్వకపోవడం, మరిసటి రోజు ఇన్‌వార్డులో నమోద్ చేయించడం ,డిస్టిక్ వెల్ఫేర్ అధికారికి గాని చైల్డ్ వెల్ఫేర్ కమీటికి గాని తెలపకపోవడంలో అంతర్యం ఎమిటిటో ,బాలికపై అబ్యూస్ జరిగిన పిఓ-ఐసి పలుమార్లు 14 నుండి 20వ తేది వరకు జిల్లా సంక్షేమ అధికారిని కలవడం జరిగినది.కాని ఇట్టి విషయం వారికి తెల్పకపోవడం ఈ విషయంను దాచిపెట్టడంగా భావించవచ్చుకదా..పిఓఐసి బాలసదనంలో జరిగిన సంఘటన వివరాలను నివేదిక తయారు చేసుకుని 19వ తేదిన సెలవుపై పోయి నల్లగొండ జిల్లాలోని వివిధ పత్రికలకు ఇవ్వడంలో ఏమిటి అంతర్యం.మొదట డిసిపిఓ,బాలసదన్ సూపరిండెంట్ మరియు పిఓఐసికి షోకాస్ నోటిసులు అందజేసి,చివరకు ఇద్దరిని తప్పించి,పిఓఐసిని మాత్రం తప్పించడంలో ఏమి జరిగినదని అన్నారు.ఇట్టి విషయంలో పూర్తి విచారణ చేసి బాధ్యులైన ప్రతి ఒక్కరిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలో శిశు మహిళా సంక్షేమ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# పురానాపూల్ ప్లేట్లబుర్జ్‌లోని సి.ఏ.ఆర్.హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా "దీక్షాంత్ పరేడ్" కార్యక్రమం








సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః పురానాపూల్ పేట్లబర్జులోని సి.ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానంలో గురువారం "దీక్షాంత్ పరేడ్" (పాసింగ్ ఆవుట్ పరేడ్) కార్యక్రమం అంగరంగ వైభవ ంగా జరిగింది. ఈ పరేడ్ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి ఏ.ఆర్.,ఐ.టి.,సి, పి.టి.ఓ.-మెకానిక్ ఎస్‌సిటిపిసిల (ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్స్)లు పాల్గొని ఎంతో క్రమశిక్షణతో పాసింగ్ ఆవుట్ పరేడ్‌ను ప్రదర్శించారు. ఈ పరేడ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్, పాల్గొని పాసింగ్ ఆవుట్ పరేడ్‌ను తిలకించారు. 21-2-20024నుంచి ఎస్.సి.పి.టి.సి.లు వారి నియామకం తరావ్త,వివిధ జిల్లాలకు సంబంధించిన (747) ఎస్.సి.టి.పి.సి.లు(9) నెలల బేసిక్ ఇండక్షన్ శిక్షణకోసం హైదరాబాద్‌లోని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్,పేట్లబుర్జు (212),మెట్రో బ్యారక్ లెర్నింగ్ సెంటర్స్ బేగంపేట్‌లో (313),గోషామహల్‌లో (313)లో తగిన శిక్షణ పొందారు. ఈ 9నెలల బేసిక్ ఇండక్షన్ కోర్సులో,బి.ఎన్.ఎస్. అండ్ బి.ఎస్.ఏ.,బి.ఎన్.ఎస్.ఎస్. అండ్ ఎస్.పి.ఎల్. అండ్ లోకల్ లాస్,... లా అండ్ ఆర్డర్,క్రైమ్ అండ్ ఇన్విస్టిగేషన్,ఇంటెలిజెన్స్,ఇంటర్నల్ సెక్యూరిటీ ,పర్సనాలిటీ డెవలప్‌మెంట్,పోలీస్ అడ్మినిస్ట్రేషన్ అండ్ డాక్యుమెంటేషన్‌పై ఇండోర్ తరగతులు నిర్వహించబడ్డాయి. ఆవుట్ డోర్ సెక్షన్‌లో ,క్యాడెట్లకు యోగా, ధ్యానం,శారీరక శిక్షణ,స్క్వాడ్ డ్రిల్,లాఠీ డ్రిల్,ఆర్మ్స్ డ్రిల్,పరేడ్ డ్రిల్,ఆయుధ వ్యూహాలు,కాల్పులు,ట్రాఫిక డ్రిల్,బేస్ క్యాంప్ అండ్ ఫీల్డ్ క్రాఫ్ట్‌వంటి వాటిలో శిక్షణ ప్రత్యేకంగా శిక్షణ పొందారు. అదనపు డి.సి.పి./ప్రిన్సిపాల్,సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన వారి మొత్తం శిక్షణ ప్రక్రియను వివరిస్తూ తగిన నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా కార్ హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి, ట్రైనీలకు ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రారంభంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ ప్రత్యేకంగా పరేడ్‌ను పరిశీలించి, పరేడ్‌నుంచి సాధారణ వందనంను స్వీకరించారు. అంతేగాక ఇండోర్,ఆవుట్ డోర్,ఆల్ రౌండర్,ఫైరింగ్ ఈవెంట్లలో రాణించిన శిక్షణార్థులకు ప్రత్యేకంగా జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా వారినుద్దేశించి నగర పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ 747 మంది ఫాసింగ్ ఆవుట్ పరేడ్‌ను విజయవంతంగా చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం శిక్షణ అభ్యర్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పోలీస్ ఉద్యోగం అనేది ఒక పవిత్రమైన ఉద్యోగమని, పోలీస్ ఏ ఒక్క రోజు పనిచేయకున్న సమాజం నడవదుఅని ఆయన చెప్పారు. ఆలాంటి పోలీసులు నిరంతరం సమాజానికై శ్రమిస్తూ ఉండే ఈ తరుణంలో వారికి కుటుంబ సభ్యుల సహకారం ఖచ్చితంగా ఉండాలని, శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ళ శిక్షణ సమయంలో చేసే ప్రతిజ్ఞ సారాంశాన్ని తెలుపుతూ పోలీసు శిక్షణ పొందిన వారు ఆకుంఠిత దీక్షతో పనిచేయాలన్నారు. పోలీసులు రాజ్యాంగానికి విధేయతను చూపాలని, పోలీసులు నిజాయితీగా,న్యాయంగా పనిచేయాలని, ప్రజల మాన,ప్రాణాలు కాపాడడంలో పోలీసులు తమ కర్తవ్యన్ని నేరవేర్చాలన్నారు. ఇవి మీ సర్వీసు ముగింపువరకు వాటికి కట్టుబడి ఉద్యోగాన్ని నిర్వహింప చేయాలని ఆయన చెప్పారు. అందరు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని,పోలీసు ఉద్యోగం అనేది ఒక టెస్ట్ క్రికెట్ మ్యాచ్‌లాంటిదని,దీనికి శ్రామిక సామర్థ్యం,ఓపికను తప్పకుండా అలవర్చుకున్నప్పుడే మన జీవితం ఏలాంటి అడ్డంకులు లేకుండా సర్వీసు సాఫీగా ముందుకు సాగుతుందన్నారు. మిమ్మల్నిచూస్తే నా అనుభవాలు గుర్తుకువస్తున్నాయని,1992లో తాను ఐ.పి.ఎస్. శిక్షణ పొందానని, 80 మందితో మా ఫాసింగ్ ఆవట్ పరేడ్ వర్షంలో జరిగిందని ఆయన గుర్తు చేశారు. తాను పోలీసు శాఖలో శిక్షణ పొంది నేటికి 33 సంవత్సరాలు అవుతున్నాయని,పోలీసు శిక్షణ తీసుకున్న అభ్యర్థులకు కొన్ని ముఖ్య సూచనలుకూడా తెలియజేయడం జరిగిందన్నారు. విధి నిర్వహణలో వత్తిడివల్ల పోలీసులు చెడు అలవాట్లకు ఆకర్సితులవుతున్నారని, వాటికి దూరంగా ఉండాలని,మీరు ఇప్పుడు ఉన్న ఫిజికల్ ఫిట్‌నెస్‌ను కాపాడుకుంటే రాఆబోయే 30 ఏళ్ళ తర్వాతకూడ ఇప్పుడు వేసుకున్న యూనిఫారమ్‌ను ధరించే విధంగా ఉండాలన్నారు. తాను 33 ఏళ్ళ పోలీస్ సర్వీస్‌లో 75-76 కె.జి.ల బరువు మధ్యలో ఉన్నానని, నా ఫిట్‌నెస్‌కూడా అదేవిధంగా ఉండడానికి చాలా శ్రమిస్తానని ఆయన చెప్పారు. జీత,భత్యాలను అనుసరించి మన స్థాయినిబట్టి డబ్బుల విషయంలో సర్దుకుపోవాలి,కాని పోలీసులు ఏలాంటి అవినీతికి పాల్పడకూడదని,తమ ఐ.పి.ఎస్..లాంటి ఉద్యోగంలో కూడా జీతాలు అంతంత మాత్రమే ఉంటాయని,జీతాలు మన సీర్వీసు పెరిగిన కొద్ది మెల్ల మెల్గా జీతాలు పెరుగుతూ ఉంటాయని ఆయన పేర్కొన్నారు. పోలీసు శిక్షణ తీసుకున్న మీరందరు మీ సేవలద్వారా పోలీసు శాఖకు మంచి పేరును తీసుకురావాలని,ప్రస్తుతం టెక్నాలజీపరంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాదిరి ఎన్నో మార్పులు వస్తున్నాయని,మీరుకూడా కాలానుగుణంగా వస్తున్న కొత్త మార్పులను నేర్చుకుంటూ ఉండాలన్నారు. మీరు ఏది చేసిన చాలా జాగ్రత్తగా ఆలోచించి చేయాలని,లేనిచో పోలీసు శాఖకు చెడ్డపేరు వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్ హెడ్‌క్వార్టర్స్ డి.సి.పి. రక్షిత కృష్ణమూర్తి,అదనపు డి.సి.పి.,ప్రిన్సిపల్ మద్దిపాటి శ్రీనివాసరావు, సిటీ పోలీస్ ట్రైనింగ్ అదనపు డి.సి.పి. ఆనంద్, మెట్రో బరాక్ లెర్నింగ్ గోషామహల్ సెంటర్ భాస్కర్ ఇతర అధికారులు,అభ్యర్థుల తల్లిదండ్రులు,బంధువులు పాల్గొన్నారు.

# కార్వాన్ వార్డు కార్యాలయంలో ఆయూష్ వెల్ సెంటర్‌ను ప్రారంభించిన బి.జె.వై.ఎం.సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీ



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్‌ః కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సూచన మేరకు ప్రతి బస్తీ దవాఖానలో ఆయూష్ వెల్ సెంబర్‌ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో గురువారం కార్వాన్‌లోని బల్దియా వార్డు -13లోగల అర్బన్ హెల్త్ సెంటర్‌లో నూతనంగా ఆయూష్ వెల్ సెంటర్‌ను బి.జె.వై.ఎం. సెంట్రల్ జిల్లా కార్యదర్శి దేవర వంశీ ఆసుపత్రికి ముఖ్య అతిథిగా విచ్చేసి,లాంఛనంగా వెల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవర వంశీ మాట్లాడుతూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడి దేశ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ధన్వంతరి భగవాన్‌ను ఆదర్శంగా తీసుకుని,ప్రతి బస్తీలో ఆయూష్ వెల్ సెంటర్‌ల ఏర్పాటుకు శంఖారావం పూరించడంవల్ల,ఈ సెంటర్‌ల ఏర్పాటువల్ల స్థానిక ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు ఆయూష్ సెంటర్‌ద్వారా లభ్యమవుతాయన్నారు. స్థానికక ప్రజలు ఆయూష్ వెల్ సెంబర్‌ను పూర్తిగా సద్వినియొగం చేసుకుని,సంపూర్ణ ఆరోగ్యవంతులుగా మారాలని ఆయన ఆకాంక్షించారు. ప్రారంభంలో దేవర వంశీ శ్రీధన్వంతరి భగవాన్ చిత్రపటానికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. శ్రీకాంత్ ప్రత్యేకంగా దేవర వంశీని శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. నర్మద,డా. శ్రీలక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.



## అవంతి నగర్ పార్కు చుట్టూ పూల మొక్కల ఏర్పాటు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదర్ గూడా అవంతి నగర్ కాలనీ పార్క్ చుట్టూ కాలనీ వాసులు గ్రీనరీ కావాలని కోరడంతో కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గురువారం పూల మొక్కలు ఏర్పాటు చేశారు. హార్టికల్చర్ డిపార్ట్మెంట్ అధికారి భాస్కర్ తో మాట్లాడి పార్కు చుట్టూ పూల మొక్కలు నాటించడం జరిగింది. ఈ ఏర్పాటుతో కాలనీవాసులు వెంకట్ రెడ్డి , జె పి బక్కోడియా , ప్రసాద్ , కపిల్ అగర్వాల్ , మోహన్లాల్ లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ఫయాజ్, బ్లెస్సి, కాంగ్రెస్ లీడర్స్ మహేష్ కుమార్, శేఖర్, జగదీష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పైసాబజార్ 'క్రెడిట్ కార్డ్ రివార్డ్ కాలిక్యులేటర్' ప్రారంభం

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: వినియోగదారులు వివిధ లావాదేవీల్లో సరైన క్రెడిట్ కార్డును ఎంచుకునేందుకు వీలుగా 'క్రెడిట్ కార్డ్ రివార్డ్ క్యాలిక్యులేటర్' ను ప్రారంభించామని పైసాబజార్ క్రెడిట్ కార్డ్స్ హెడ్ రోహిత్ చిబ్బర్ తెలిపారు. ఈ క్యాలిక్యులేటర్ జర్నీ, షాపింగ్, డైనింగ్, కిరాణా, ఇంధనం మొదలైన వాటితో సహా వివిధ సందర్భాలలో ఖర్చు చేసినప్పుడు సంపాదించగల రివార్డ్లపై స్పష్టమైన వీక్షణతో కాలిక్యులేటర్ ఉండనుందన్నారు. ఇది వివరాలు తెలుసుకోవడానికి, పోల్చుకోవడానికి, గరిష్ట రివార్డును పొందడానికి అవసరమైన సమగ్ర సమాచారాన్ని సెకండ్లలో అందిస్తుందన్నారు. రివార్డ్ క్యాలిక్యులేటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. క్రెడిట్ కార్డ్ వినియోగదారులలో ఎక్కువ మంది ఎదుర్కొంటున్న పెద్ద సవాలును పరిష్కరించనున్నామని తెలిపారు. రివార్డుల కోసం ఏ కార్డు ఉపయోగించాలో స్పష్టత లేకపోవడం పెద్ద లోపమన్నారు. వినియోగదారులు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడం మా లక్ష్యమన్నారు. వినియోగదారులు వివిధ క్రెడిట్ కార్డ్లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఆర్థికంగా మెరుగుపడేలా స్మార్ట్ నిర్ణయాలు తీసుకోవడానికి సహాయపడడం ఈ సంవత్సరానికి సంస్థ ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఉందన్నారు. ప్రతి కార్డు సమగ్ర సమాచారాన్ని సులభంగా యాక్సెస్ చేయడం ద్వారా.. ప్రతి వినియోగదారుడు ప్రత్యేక వ్యయ విధానాలకు అనుగుణంగా స్మార్ట్ ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

## వాజ్ పేయ్ నగర్‌లో కార్పొరేటర్ రాజ్యలక్ష్మీ పర్యటన



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని వాజ్ పేయ్ నగర్ లో గురువారం కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె, స్థానికు లను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు. డ్రైనేజీ,పారిశుద్ధ్య సమస్యలను కార్పొరేట ర్ దృ్యష్టికి తీసుకుని వచ్చారు. దీనికి స్పందిం చిన కార్పొరేటర్ మాట్లాడుతూ...నాలాలో సిల్ట్ ఎందుకు తీయడం లేదని సిబ్బందిని ప్రశ్నించారు. బస్తీలలో పదే పదే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కార్పొరేటర్, సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ సత్యలక్ష్మి, జలమండలి మేనేజర్ నవీన్, సూపర్ వైజర్ లు నాగార్జున, సాగర్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు ఓం ప్రకాష్, నాయకులు సోమ నాథాచారి, కాలనీ వాసులు శ్రీకాంత్, బిల్లా తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థలద్వారా కో-మేనేజ్‌మెంట్ ద్వారా నడుపుతున్న సఖి కేంద్రాల రద్దు

### -జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వర్‌రావు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః మహిళా,శిశు,దివ్యాంగులు,వయో వృద్ధుల శాఖ హైదరాబాద్ జిల్లా తరపున నడుపబడుతున్న "సఖి"కేంద్రాలైన బంజారహిల్స్ రోడ్ నెం.12,సైదాబాద్‌లోగల అర్హత కలిగిన స్వచ్ఛంధ సంస్థలద్వారా/కో-మేనేజ్‌మెంట్‌తో నడుపుటకోసం గతంలో ఇచ్చినటువంటి నోటిఫికేషన్/నియామక ప్రకటనను అడ్మినిస్ట్రేటివ్ కారణాలవల్ల రద్దు చేయబడిందని జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ గమనిక ప్రకటనను ప్రజలు,స్వచ్ఛంధ సంస్థలు గమనించగలరని ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది




### – శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం

బాలానగర్ మేజర్ న్యూస్ : శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా వస్త్రాలు అందచేశారు. అనంతరం వ్యాసరచన, కవిత్వం, ప్రశ్నావినోదము లాంటి విభిన్నపోటీలలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకి బహుమతులు, బిస్కెట్లు, ఫ్రూట్ జ్యూస్ అందచేశారు. ఈ సందర్భంగా ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ విద్యార్థి దశలో మన జీవితంలో అతి ముఖ్యమైన వారు తల్లిదండ్రులు, గురువులేనని, విద్యార్థులని, సమాజాన్ని తీర్చిదిద్దగల మహా శక్తి ఉపాధ్యాయుల చేతుల్లో ఉందని అన్నారు. సరైన విద్యతోనే రేపటి సమాజాన్ని నిర్మించవచ్చునని అన్నారు. సుసంపన్నమైన దేశం కోసం సిద్ధమవుతున్ననేటి బాలలే రేపటి జాతి రత్నాలని వాఖ్యానించారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణను అలవర్చుకోవాలని అన్నారు. సరైన పద్ధతిలో చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. విద్యార్థులు గురువుల పట్ల గౌరవంగా ఉండి, ఎప్పటి పాఠాలను అప్పుడే చదివినప్పుడు మంచి ఫలితాలు వస్తాయన్నారు. అలాగే శ్రీరంగం ఫౌండేషన్ తరపున పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు ఉపకార వేతనం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, విశ్రాంత ప్రత్యేక మెట్రోపాలిటీ మేజిస్ట్రేట్ ఎం.ఎం.విజయ జ్యోతి, అడ్వకేట్ రజిని, రూప యాచంద్ర, సంధ్య ఆకూరి, కందగట్ల కవిత రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్ర రెడ్డి మరియు శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటిదీపాల మహావేడుక..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ :ఎన్టీఆర్ స్టేడియంలో 14యేళ్ళుగా జరుగుతున్న మహాయజ్ఞం ఇది.వివిధ ఆలయాల నుంచి ఉత్సవ విగ్రహాల తీసుకు వచ్చి కళ్యాణోత్సవాలు నిర్వహించడం ఆనవాయితి.పీఠాధిపతులు, ప్రవచనకారులు ఈ వేడుకల్లో పాల్గొంటున్నారు.17రోజుల కోటి దీపోత్సవంలో 13రోజులు విజయవంతంగా కొనసాగాయి.కోటిదీపోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పూరీజగన్నాథుని పూజ,యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం,బాసర సరస్వతీ మహాపూజ, సుబ్రహ్మణ్యస్వామి పూజ నిర్వహించారు. కేంద్రమంత్రులు రాజ్‌నాథ్,జి.కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.దేశసంస్కృతిని కాపాడటం దేశరక్షణలాగే గొప్పవిషయమని కేంద్రమంత్రి రాజ్‌నాథ్ పేర్కొనడం విశేషం!

# అల్వాల్‌కు చెందిన రైతు సేవ సంఘం భూమిపై కబ్జాకోరుల కన్ను.

### – మైనంపల్లి చొరవతో తిరిగి స్వాధీనం – విలేకరుల సమావేశం లో వివరాలను వెల్లడించిన తోట గోపాల్ రెడ్డి



అల్వాల్,మేజర్ న్యూస్ : అల్వాల్ కు చెందిన సిండికేట్ రైతుల సేవా సహకార సంఘం లిమిటెడ్ కు సంబంధించిన సుమారు నాలుగు ఎకరాల భూమి ఖాలీగా ఉండటం తో దళారులు భుఖబ్జాదారులు దానిపై కన్నేశారనీ గురువారం సహకార సంఘం చైర్మన్ తోట గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో లో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. మేనేజర్ ప్రేమ్ నాథ్, డైరెక్టర్లు చంద్ర మౌళి రెడ్డి,మురళీ కృష్ణ,చైమెన్ లు మాట్లాడుతూ 1997 లో రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ సర్వే నంబర్ 782 దేవర యాంజాల్ పరిధి లో ఉన్న భూమిని కొందరు కబ్జా చేశారని అన్నారు. అడ్వకేట్ వృత్తిలో ఉన్న నవనీతం,సుజాతలు నకిలీ పత్రాలు సృష్టించి క్రయ విక్రయాలు కూడా జరిపిన విషయం గుర్తించిన రైతుల అట్టి భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చెయ్యడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని మల్కాజిగిరి మాజీ శాసన సభ్యులు మైనం పల్లి దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి సమస్యను పరిష్కరించి భిమిని వారి చేరనుంది విడిపించి రైతు సేవా సహకార సంఘానికి దక్కేలా చేశారని అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. అట్టి భూమిని రైతులకు ఉపయోగపడేలా కార్యక్రమాలను తీసుకుంటామని, భూమికి సర్వే ద్వారా హద్దులను ఏర్పాటు చేసి కంచె నిర్మిస్తామని అన్నారు. కార్యక్రమంలో నిమ్మ అశోక్ రెడ్డి,బొబ్బిలి సురేందర్ రెడ్డి,కృష్ణ గౌడ్,బలవంత రెడ్డి,రాజ్ సింహ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పోరాట సమితి జాతీయ మహాసభలను జయప్రదం చేయండి




### – గోడ పత్రికను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు కె. ఏసురత్నం

బాలానగర్ మేజర్ న్యూస్ :దళిత హక్కుల పోరాట సమితి జనవరి 5.6.7 తేదీలలో జరిగే 2.వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ కూకట్ పల్లి నియోజకవర్గం మండల సిపిఐ మండల కార్యదర్శి జి. కృష్ణ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ నగర్ సిపిఐ కార్యాలయంలో గురువారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కె. ఏసురత్నం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు డి. బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖైరతాబాద్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో జరిగే డి హెచ్ పి ఎస్ జాతీయ 2వ మహాసభలను వాడ వాడలా, గ్రామ గ్రామాల నుండి భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని ప్రజలకు పిలువు నిచ్చారు. దేశం నలు మూలల నుండి 50 వేల మందిని బహిరంగ సభకు తరలించాలని ప్రజలకు, సానుభూతి పరులకు పిలువునిచ్చారు. బీజేపీ ప్రభుత్వం హయాంలోనే దేశంలో మహిళలపై, దళితులపై చిన్నపిల్లలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మణిపూర్ లో మళ్లీ చెలరేగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న మణిపూర్ రాష్ట్రంలో రోజు ఏదో ఒక ప్రాంతంలో ఒకరిపై ఒకరు దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రధాన మంత్రి కనీసం దాడుల పట్ల స్పందించకపోవడం విచారకరమన్నారు. మణిపూర్ లో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నా అక్కడ జరుగుతున్న దారుణాలను చూస్తుంటే ఎంతో బాధ కలిగిస్తుందన్నారు. ఇలాంటి దాడులు మళ్లీ వునరావృఎతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రశాంతమైన భారతావనిలో మళ్లీ ప్రశాంతత కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం దావీద్, ఎం చంద్రమ్మ, బీ. లక్ష్మి, ఎ. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి అయ్యప్ప స్వాములకు నిత్యం భిక్ష ప్రసాదం – గడ్డం రాజేశ్వర్ రెడ్డి గురుస్వామి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం కమిటీ ఆలయంలో గురువారం నుండి డిసెంబర్ నుండి 31వరకు అయ్యప్ప స్వాములకు ప్రతి రోజూ భిక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గడ్డం రాజేశ్వర్ రెడ్డి గురుస్వామి తెలిపారు. అందులో భాగంగా గురువారం మొదటి రోజు అందరు స్వాములు బిక్ష కార్యక్రమంలో పాల్గొని భిక్ష చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి భక్తులు అందరూ కలిసి ఈ విధంగా భిక్ష కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి, కుమారస్వామి, అప్పల నాయుడు, సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, రమేష్ యాదవ్, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, సాయి స్వామి, కరుణాకర్, రవీందర్ రెడ్డి, వీరన్న, సంపత్ రెడ్డి, దశరథ్, మధు స్వామి, శివ స్వామి, ధర్మా రెడ్డి స్వామి, నరసింహ అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 8 మ్యాట్రిక్స్ ఆధ్వర్యంలో ఘనంగా డిజైన్ కాన్‌క్లేవ్







హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ అయిన హైదరాబాద్లోని టి–హబ్లో 8 మ్యాట్రిక్స్ డిజైన్ కాన్క్లేవ్ను నిర్వహించారు. మార్స్ మీడియా, ఇవాల్ స్కిల్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఫ్యాషన్, జ్యూయెలరీ, ఇంటిరీయర్స్, సస్టెయినబులిటీ, గేమింగ్, ఏఆర్, వీఆర్, ఉత్పత్తులు, హెల్త్కేర్, సాఫ్ట్వేర్, సైబర్ సెక్యూరిటీ లాంటి వివిధ రంగాలకు చెందిన నిపుణులు, పరిశ్రమ పెద్దలు ఈ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. టీవర్క్స సీఈఓ తనికెళ్ల జోగేందర్, మాథ్ టీహబ్ సీఈఓ రాహుల్ పైత్, టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా తదితర ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా 8 మ్యాట్రిక్స్ డిజైన్స్ సంస్థకు తమ అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ప్రతినిధులు, వివిధ పరిశ్రమల దిగ్గజాలు, డిజైన్ బ్రాండ్ లీడర్లు కలిసి 250 మంది వరకు పాల్గొన్న ఈ సమావేశంలో అర్థవంతమైన చర్చలు జరిగాయి. అనంతరం సృజనాత్మకమైన డిజైన్లు రూపొందించిన పలువురిని అవార్డులతో సత్కరించారు. ఈ సందర్భంగా 8 మ్యాట్రిక్స్ డిజైన్ కాన్క్లేవ్ వ్యవస్థాపకుడు, సీఈఓ రాజ్ సావన్కర్ మాట్లాడుతూ, సృజనాత్మకతకు, డిజైనింగ్ రంగంలో అద్భుతాలు సృష్టించేందుకు ఈ సదస్సు వేదికగా నిలిచిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి పోస్టర్ను ఆవిష్కరించిన తెలంగాణ ఐటీ శాక మంత్రి శ్రీధర్బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మన నిత్యజీవితంలోని పలు అంశాలకు సంబంధించి డిజైనింగ్ చాలా ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అందుకే ఈ ప్రత్యేక సదస్సు నిర్వహించి, అన్ని రంగాల డిజైనింగ్ నిపుణులతో విస్తృతంగా చర్చించినట్లు తెలిపారు. డిజైనింగ్ రంగానికి చాలా అద్భుతమైన భవిష్యత్తు ఉందని, అందువల్ల ఈ సంస్థతో పాటు ఇక్కడకు వచ్చిన అందరికీ శుభాభినందనలు తెలుపుతున్నానని మాథ్ టీహబ్ సీఈఓ రాహుల్ పైత్ అన్నారు.

డిజైన్ థింకింగ్ రంగానివే రాబోయే రోజులని, ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి దూరదృష్టితో తెలంగాణ మరోసారి ఈ రంగంలో ముందంజలో ఉండబోతోందని టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా చెప్పారు. విద్య, సాఫ్ట్వేర్, జ్యూయెలరీ తదితర రంగాలకు చెందిన డిజైనింగ్ నిపుణులు ఇక్కడకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనని, ఇలాంటివి కళాశాలల్లో కూడా జరగాలని ఆకాంక్షించారు. కేవలం ఇంజినీరింగ్, వైద్య విద్యలే కాక.. ఇలాంటి రంగాలు కూడా ఉన్నాయన్న విషయం విద్యార్థులకు తెలియడం ముఖ్యమని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా ఇవాల్ స్కిల్స్ సీఈఓ సౌమ్య రావుల మాట్లాడుతూ, విద్యార్థులకు డిజైనింగ్ రంగంలో ఉన్న అవకాశాలను వివరించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని, భవిష్యత్తులో ఇలాంటివి మరిన్ని కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించాలన్నది తమ ధ్యేయమని అన్నారు.

# లబ్దిదారులకు 125 చెక్కులను పంపిణి

## చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భువనగిరి పట్టణ, మండలంనకు సంబందించిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ 125 చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేసారు. ఇందులో సిపిఎం రిలీఫ్ ఫండ్ 51,33,500లను కూడ లబ్దిదారునికి అందజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవెస్ చీస్తి, భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశపడిగెల ప్రదీప్, ఎలిమినేటి కృష్ణారెడ్డి పాల్గోన్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

## ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ :గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యమని ప్రభుత్వవిప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని హాజీపూర్ గ్రామంలో బీటురోడ్డు పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. అనంతరం మైలారం క్రింది తండాలో సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. చీకటిమామిడి గ్రామంలో జూపల్లి అనిల్‌కు చెందిన ఎలక్ట్రికల్ వాహనాల షోరూంని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాలను వాడాలని అన్నారు. వాహనాల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ మినహాయింపు ప్రభుత్వం అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల,గ్రామ నాయకులు అధికారులు, అనధికారులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోర్టు అనుమతివ్వడం హర్షదాయకం

## తాటికొండ సీతయ్య



తుంగతుర్తి, మేజర్ న్యూస్ : గురువారం మహబూబాబాద్‌లో జరగాల్సిన బిఆర్ఎస్ మహా ధర్నా కు హైకోర్టు అనుమతివ్వడం హర్షించ దగ్గ విషయం అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమక్షంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసి మహాధర్నా జరుగకుండా చేయాలని చూసినప్పటికీ కోర్టు అనుకూలంగా తీర్పివ్వడం ప్రభుత్వానికి ఎదురు దెబ్బ అని అన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్ల కూడదు

## - చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి

## - సమగ్ర కుటుంబ ఇంటిని సర్వే డేటా ఎంట్రీ కోసం అవగాహన సదస్సు



మునుగోడు, మేజర్‌న్యూస్ : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎలాంటి తప్పులు దొర్ల కూడదని చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సూచించారు. గురు వారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు.సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే కోసం ఏన్యూమ రేటర్లు తీసుకు వచ్చిన డేటాను చాలా జాగ్రత్తగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని కోరారు.ప్రతి ఒక్కరి డేటాను గోప్యంగా ఉంచాలని తెలిపారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ ఏమ్.నరేందర్, మండల అభివృద్ధి అధికారి మేకల విజయ్ భాస్కర్, మండల పంచాయతీ అధికారి కె.స్వరూప రాణి, పంచాయతి కార్యదర్శులు, ఏమ్పిఎస్ఓ సూపర్వైజర్‌లు డేటా ఎంట్రీ ఆపరేటర్‌లు పాల్గొన్నారు.

### చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో

# మండల మొదటి స్థానం సాధించిన గాంధీజీ విద్యార్థులు

## - చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన గాంధీజీ విద్యార్థులు

## - చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు ఘన సన్మానం




చండూర్, మేజర్‌న్యూస్ : జనవిజ్ఞాన వేదిక తెలంగాణ ప్రతి సంవత్సరం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు-2024 కార్యక్రమంలో భాగంగా బాలబాలికల విద్యా, విజ్ఞానం, వికాసం కోసం నిర్వహించే మండల స్థాయి టాలెంట్ పోటీ పరీక్షలలో చండూరు మండలంలోని అన్ని పాఠశాలలు పాల్గొనగా, గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివప్రియ (10 వ తరగతి), శిరంశెట్టి అక్షర (9వ తరగతి), యం.ఇందు (8వ తరగతి) విజయదుందుభి మ్రోగించి మండల మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించారు. విజేతలను ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అభినందించి, జ్ఞాపికలను అందచేసారు. ఈ నెల 28 వ తారీఖున జిల్లా కేంద్రం నల్లగొండలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో విజయం సాధించి, రాష్ట్ర స్థాయిలో గాంధీజీ పాఠశాలకు కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, యాదగిరి, విజయ్ తదీతరులు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన విద్యార్థులు




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను గురువారం జడ్పిహెచ్ఎస్ నేరేడుచర్ల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ మాతంగి సైదులు, మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్ లో ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో జడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల ప్రథమ స్థానం, గురుకుల పాఠశాలల విభాగంలో మహాత్మ జ్యోతిరావ్ పూలే బాలుర పాఠశాల ప్రథమ స్థానం, ప్రైవేట్ పాఠశాలల విభాగంలో పినాకిల్ పాఠశాల ప్రథమ స్థానం, తెలుగు మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ మేడారం ప్రథమ స్థానం సాధించాయి. మండల స్థాయిలో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు మండల విద్యాధికారి పి.సత్యనారాయణ రెడ్డి, మెమెంటోలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్.విజయకుమార్ శ్యాంబాబు ఆర్.సత్యనారా యణ ఆర్.శ్రీనివాస్,ఎం.మాధవి స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భావి భారత పౌరుల భవిష్యత్తుతో చెలగాటం ఆడవద్దు

## బిఆర్ఎస్ నేత రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : భావి భారత పౌరుల భవిష్యత్తుతో పాలకులు చెలగాటం ఆడవద్దని బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం నాడు నేరేడుచర్లలో సందర్శనకు వచ్చిన జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ రాంబాబుకు వినతిపత్రం ఇచ్చిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ హాస్టళ్ల లోనూ కలుషిత ఆహారాన్ని భుజించడం వల్ల వందల సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తీవ్ర అస్వస్థకు గురవుతున్నారని సంక్షేమ హాస్టళ్ల నిర్వహణలో ప్రభుత్వానికి ఎందుకు అంత అలసత్వమని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటిఎన్నో సంఘటనలు జరిగాయని, ప్రభుత్వం విచారణకు ఆదేశించి చేతులు దులుపుకుంటుందని అందువల్ల ఇలాంటి సంఘటనలు మళ్ళీ మళ్ళీ పునరావృతం అవుతున్నాయని దీనికి ఎక్కడో ఒక దగ్గర చెక్ పెట్టకపోతే విద్యార్థుల భవిష్యత్తు అంధకారం అవుతుందని పిల్లలపై ఎంతో ఆశలు పెంచుకొని తల్లిదండ్రులు తమ పిల్లలను గురుకుల పాఠశాలల్లోనూ ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలోనూ చేర్పిస్తున్నారని, కాబట్టి తల్లిదండ్రులను నమ్మకం వమ్ము కాకుండా ఉండాలంటే ప్రభుత్వం అన్ని గురుకుల మరియు ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ల కు ప్రత్యేక అధికారులను నియమించి నిరంతరం పర్యవేక్షణలో ఉంచాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరిగితే అందుకు సంబంధించిన ఉద్యోగులను బర్తరఫ్ చేయాలని ఆయన తన వినతి పత్రంలో డిమాండ్ చేశారు.